సుఫల

# అక్షరం

www.aksharamtelugudaily.com

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

గురువారం 30, మే 2024 పేజీలు : 4






## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జీ.ఎం ఎస్.సుధాకరరావు

2లో

## లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు... సన్నద్ధం కావాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్




**ఖమ్మం/ తల్లాడ ( అక్షరంన్యూస్):** లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 4న ఉదయం 8 గంటలకు ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల నందు ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తుంచుకోవాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరూ తప్పని సరిగా గుర్తింపు కార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంభాషణలు పెట్టుకోవద్దని,

మిగతా2 లో..

## జిల్లాలో పచ్చిరొట్టె, పత్తి విత్తనాలకు ఎలాంటి కొరత లేదు

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్




**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** జిల్లాలో పచ్చిరొట్టె, పత్తి విత్తనాలకు ఎలాంటి కొరత లేదని, కావాల్సినంత అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుండి జిల్లాకు 21,276 క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనం కేటాయింపులు జరిగి, జిల్లాకు 14,067 క్వింటాళ్ల విత్తనం చేరుకుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు 8,908 క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనం అమ్మకం జరగగా, ఇంకనూ 5,159 క్వింటాళ్ల విత్తనం అందుబాటులో వున్నదని, అదే కాకుండా ఇంకా విత్తనాలు వస్తాయని ఆయన తెలిపారు. జిల్లాలో వర్షాకాలంలో 2,01,834 ఎకరాల్లో పత్తి పంట సాగు అంచనా వున్నదని, ఒక ఎకరాకు 2 ప్యాకెట్ల చొప్పున పత్తి విత్తనాలు అవసరం అవుతాయని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటికే 4,49,347 ప్యాకెట్ల పత్తి విత్తనం

మిగతా2 లో..

## డివైడర్‌ను ఢీకొట్టిన లారీ..

- క్యాబిన్ భాగం, లారీ వెనుక భాగం విడిపోయి రెండుగా విరిగిన లారీ
- ఎటువంటి సూచికలు, బోర్డు లేకపోవటంతో ఘటన
- రాయ్‌పూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న గుండ్రని ఇనుప తీగల లోడ్ లారీ
- ప్రమాదం జరిగిన దగ్గర డివైడర్ ఢీకొన్న పలు వాహనాలు
- సూచిక ఏర్పాటులో చొప్పదండి మున్సిపల్ యంత్రాంగం అలసత్వం

2లో



## ప్రజా రక్షణే.. ధ్యేయం..



- వర్షాకాలంలో ముందస్తుగా జాగ్రత్త చర్యలు
- శ్రీ యం. శ్రీనివాస్, ఐపియస్

**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, మంచిర్యాల జోన్ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలం లో కురుస్తున్న వర్షాలకు మంచిర్యాల జిల్లాలోని కొన్నిలోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి అయి, ఆస్తి నష్టం మరియు పశువులకు ప్రాణ నష్టం జరుగుచున్నది. మనుషులు వరదలలో చిక్కుకుని ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇట్టి ఇబ్బందులను అధిగమించుటకు గాను, రామగుండం పోలీస్ కమిషనర్ యం.శ్రీనివాస్, ఐపియస్., ఆదేశం ప్రకారం, మంచిర్యాల డిసిపి., శ్రీ అశోక్ కుమార్, ఐపియస్., చొరవ తీసుకొని సమస్యను మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ బి. సంతోష్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ వ్యక్తిగత శ్రద్ధ వహించి, ఫ్లడ్ రెస్క్యూ టీం కు కావలసిన వస్తువులు కొనుగోలు చేయుటకు నిధులు మంజూరు చేయడం జరిగినది. ఈ నిధులతో 1) 10 సీట్లు కలిగిన బోటు ఐదు అశ్వితశక్తి కలిగిన మోటారతో కూడిన లైఫ్ బోట్లు రక్షణ జాకెట్లు మెడికల్ స్ట్రక్చర్స్ వుడ్ కట్టర్ నాలుగు కొనుగోలు చేశారు. పరికరాలు కొనుగోలు చేసి, ఇట్టి పరికరాలను

మిగతా2 లో..

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆర్.జీ -3 జీ.ఎం ఎన్.సుధాకర రావు సూచించారు. అందుకు తగిన ఏర్పాట్లను చేయాలని అన్నారు.జీ.ఎం కార్యాలయమునందు బుధవారం వివిధ గనుల, విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ 2 న అన్ని గనులు, విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని, గనులను,కార్యాలయాలను మామిడి తోరణాలతో, కొబ్బరి, అరటి ఆకులతో,రంగు రంగుల కాగితాలతో అలంకరించాలని సూచించారు. రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము ముందు గల అమరవీరుల స్థూపానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రన్ జి.ఎం కార్యాలయం వరకు జరుగుతుందని తెలిపారు. స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణములో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, రుచికరమైన తెలంగాణ రుచులను తెలిపే తినుబండారాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

తెలంగాణ సంస్కృతి ని తెలిపేల సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ఉద్యోగులు, వారి కుటుంబాలకు సంతోషించేలా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఈ సమావేశం లో ఎస్ వో టూ జీ ఎం లు జీ. రఘు పతి,బి. సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ పీ. ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధా కృష్ణ, ఫైనాన్స్ ఏజీఎం పీ.శ్రీనివాసులు , సివిల్ డిజిఎం పద్మరాజు, డిజిఎం ఐ ఈ డి కె. చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సర్వే అధికారి పీ. జనార్దన రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ. లక్ష్మి నారాయణ లతో పాటు వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజారక్షణే ధ్యేయం..



(మొదటి పేజీ తరువాయి)

మంచిర్యాల డిసిపి గారి కార్యాలయంలో, రామగుండం పోలీస్ కమిషనర్ , మంచిర్యాల కలెక్టర్ ఆద్వర్యం లో, మంచిర్యాల డిసిపి కి అందజేయడం జరిగినది. ఇట్టి సమావేశం లో యం. శ్రీనివాస్ ఐపీస్. మాట్లాడుతూ ప్రజల ధన, ప్రాణ రక్షణ మా ధ్యేయమని, మంచిర్యాల జిల్లా పరిధిలో, సుశిక్షితులైన 44 సభ్యులతో ఫ్లడ్ రెస్క్యూ టీం తయారు చేయడం జరిగిందని, ఈ టీం యొక్క సభ్యులు ఈ చుట్టుపక్కల ఎక్కడ వరద సమస్యలు వచ్చిన అందుబాటులో ఉండి ప్రజల యొక్క ఆస్తి, ప్రాణ రక్షణలో పాలు పంచుకోగలరని ప్రజలకు విన్నవించడం జరిగినది.

## సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ను తరలించొద్దు

**- అసంపూర్తిగా నిలిచిన రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పూర్తి చేయాలి**

**- స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ చొరవ చూపాలి**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 29(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ను తరలించేలా కొంతమంది కుట్రలు చేయడం సబబు కాదని అడ్వకేట్ తాళ్లపల్లి మధుకర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా రిజిస్ట్రార్ కార్యాలయం పై రాద్ధాంతం జరుగుతుందని, దీనివల్ల కార్యాలయం వేరే చోటికి వెళ్లే అవకాశం ఉందని అన్నారు. నాలుగు మండలాలకు రిజిస్ట్రేషన్ కార్యాలయం సేవలు అందిస్తుందని, మండలంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు వేరే చోటికి వెళ్తే ప్రజలు అవస్థలు ఎదుర్కొంటారని అన్నారు. కుట్రదారుల ఒత్తిడి తట్టుకోలేక సబ్ రిజిస్ట్రార్ దీర్ఘకాలం సెలవుపై వెళ్ళడం వారి అరాచకాలకు పరాకాష్ట అన్నారు. గతంలో సోషల్ వెల్ఫేర్ ఆఫీస్ భీమదేవరపల్లి మండలం నుండి వేరే చోటికి మార్చబడిందని, అలాగే రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మార్చేందుకు కొంత మంది కుట్రలు చేయడం బాధాకరమన్నారు. భీమదేవరపల్లి మండలంలో పిల్లర్ల దశలో అసంపూర్తిగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి పక్కాభవనం త్వరిత గతిన నిర్మించి కార్యాలయాన్ని అక్కడ కొనసాగించాలని అధికారులను కోరారు.

## ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలో హాజరైన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతిని పరుస హనుమాన్లు

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ మే 29 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం బుధవారం ఎల్లమ్మ సిద్ధుగం వేడుకల్లో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరస హనుమాన్లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ.శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దీవెనలతో ప్రజలపై ఉండి సుఖ సంతోషాలతో బాగుండాలని వేడుకున్నారు గౌడ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులకు,గౌడ సంఘం నాయకులు మల్లుగారి నర్సాగౌడ్,సింగారపు బాల గౌడ్, పాపగారి యాద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొట్టిన లారీ..

**చొప్పదండి/ కరీంనగర్, మే 29( అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో గురువారం రాత్రి సుమారు పది గంటల సమయం లో చొప్పదండి పట్టణం లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ దగ్గర చొప్పదండి నుంచి కరీంనగర్ మార్గం లో డివైడర్ ప్రారంభం అయ్యే స్థలం లో లారీ డ్రైవర్ కి డైవడర్ కనిపించక పోవటం తో నూతనంగా నిర్మించిన డివైడర్ ని డీకొని ఇనుప తీగల లోడ్ లారీ రెండు ముక్కలుగా విడిపోయింది.రెండు గా విడిపోయిన లారీ క్యాబిన్ భాగం, లారీ వెనుక భాగం విడిపోయి రెండుగా లారీ విడిపోయింది.రాయ్ పూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న గుండ్రని ఇనుప తీగల లోడ్ లారీ జవహర్ నవోదయ, అలాగే ఎస్సారేస్పీ కాలువ దాటిన తర్వాత నూతనంగా నిర్మించిన j8డివైడర్ ని డీకొని రెండు ముక్కలు అయిన లారీ రాయ్ పూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న గుండ్రని ఇనుప తీగల లోడ్ లారీ చొప్పదండి నుండి కరీంనగర్ వెళ్లే మార్గములో వరలక్ష్మి ఫంక్షన్ హాల్ దగ్గర కరీంనగర్ వైపు న డివైడర్ మొదలయ్యే ప్రదేశం లో లారీ డ్రైవర్ కి ఆకస్మాత్తుగా డివైడర్ కనిపించకపోవటం తో డివైడర్ ని బలంగా డీకొట్టటంతో లారీ క్యాబిన్ భాగం దైవదర్ కి కుడి వైపున, వెనుక భాగం డివైడర్ ఆనుకుని లారీ రెండు బాగాలుగా విడిపోయింది. ప్రమాద విషయం తెలుసుకున్న చొప్పదండి పోలీసులు వెంటనే ప్రమాద స్థలం కి వచ్చి భారీ క్రెన్ ని రప్పించి రోడ్డు మీద పడ్డ గుండ్రని ఇనుప తీగలని క్రెన్ సహాయం తో విడిపోయిన లారీ వెనుక భాగం లోకి తాడుతో పైకి లారీ లోకి ఎక్కించారు. ఈ యొక్క సహాయ చర్యల్లో చొప్పదండి పోలీసుల తరపున కానిస్టేబుల్, పోలీస్ వెహికిల్ డ్రైవర్ లు సహాయ చర్యల్లో పాల్గొన్నారు. అలాగే వీరు రహదారి వెంబడి వస్తున్న వాహనం లను నెమ్మదిగా దారి మల్లించారు. డ్రైవర్ కి గాయాలు కావటం తో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ప్రమాదం జరిగిన డివైడర్ దగ్గర డివైడర్ ని ఇప్పటికే గతం లో పలు వాహనం లు డివైడర్ ని డీకొన్నాయి. ఇప్పటికయినా డివైడర్ ఏర్పడేలా, కనపడేలా సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని వాహన దారులు, ప్రజలు కోరుతున్నారు. డివైడర్ ప్రారంభం అయ్యే స్థలం కాబట్టి డివైడర్ కనపడేలా సూచికలు, రేడియం బోర్డులు ఏర్పాటు చేయటం లో చొప్పదండి మున్సిపల్ యంత్రాంగం అలసత్వం ప్రవర్శిస్తోంది

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న జర్నలిస్ట్...



**మెదక్ బ్యూరో, మే 29(అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా మెదక్ పట్టణంలోని మెదక్ ముదిరాజ్ సంఘం నాయకులు చింతల సిద్దు కుటుంబ సమేతంగా తెలంగాణలోని అతిపెద్దదైన రెండో తిరుమల అయినటువంటి యాదాద్రి యాదగిరి నరసింహ ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యుడు నీలం మదన అధిక మెజార్టీతో గెలవాలని అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో మినిస్టర్గా మెదక్ జిల్లా నుంచి చూడాలని ఆ లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్నట్టు చెప్పారు.

## లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు... సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశాంతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం అసెంబ్లీ సెగ్నెంట్ లో మాత్రం 18 టేబుళ్లు ఏర్పాటు ఉంటుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కంట్రోల్ యూనిట్ లెక్కింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ పూర్తిగా చెక్ చేసుకోవాలని, కంట్రోల్ యూనిట్ యొక్క పింక్ సీల్, గ్రీన్ ఫీల్డ్ చెక్ చేసి కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలని, కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని, తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ అన్నారు. కంట్రోల్ యూనిట్ లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని, కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, టేబుల్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు సహాయ రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.

కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వివి ప్యాట్ల లెక్కింపు ప్రారంభమవు తుందని, వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ.టి.పి.బి.ఎస్ విధానం ద్వారా సర్వీస్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని ఆయన అన్నారు.

కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారులు, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కౌంటింగ్ అధికారులకు విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. శిక్షణ ఇవిఎం యంత్రాలతో మాక్ కౌంటింగ్ నిర్వహించి, కౌంటింగ్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, జి. గణేష్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, శిక్షణ నోడల్ అధికారి కె. శ్రీరామ్, సహాయ శిక్షణ నోడల్ అధికారి మదన్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పచ్చిరొట్టె, పత్తి విత్తనాలకు ఎలాంటి కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో వున్నదని, బుధవారం నాటికి కేవలం 34,000 ప్యాకెట్ల పత్తి విత్తనాల అమ్మకం జరిగినట్లు ఆయన అన్నారు. కావున రైతులు విత్తనాల విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, కావాల్సిన దానికి అదనంగా విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ప్రశాంతంగా విత్తనాలు కొనుక్కోవచ్చని కలెక్టర్ అన్నారు.

## ఐ ఎన్ టి యు సి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా పేర్కరాజమల్లు నియామకం



**పెద్దపల్లి రూరల్ మే 29 అక్షరం న్యూస్:** ఐ ఎన్ టి యు సి కేంద్ర కార్యలయంలో సెక్రటరి జనరల్, పర్మినెంటు వర్కర్స్ వేజు బోర్డు మెంబర్, కనీస వేతనాల పెంపు బోర్డు రాష్ట్ర చైర్మెన్ జనక్ ప్రసాద్ బోర్డు సభ్యులు ఐ ఎన్ టి యు సి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా పెరిక రాజమల్లు నియమించడం జరిగింది. కార్మికుల సమస్యలను పరిస్కరించాలని పోరాడి పరిష్కరించాలని చూచించారు. తన నియామకానికి సహకరించిన ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించినందుకు జనక్ ప్రసాద్ కు రాయమల్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామాకానికి. సహకరించిన కేంద్ర కమిటి నాయకులు నరసింహరెడ్డి, ధర్మపురి జిల్లా అధ్యకులు, వడ్డెపల్లి, దాసు కోరి శంకర్ వారికి రాయమల్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో తది తరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులన్నీ పూర్తిచేయాలి..





**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం/ తల్లాడ మే 29 (అక్షరంన్యూస్):** పాఠశాలల పునఃప్రారంభం లోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులన్నీ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వేపకుంట్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖమ్మం నగరం రాపర్తినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బురహాన్ పురం విద్యానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం కొత్తూరు (వై), చిన్న తాండ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల క్రింద మంజూరు నిధులు, చేపట్టిన పనులు, పూర్తి చేసిన పనులు, ఇంకనూ చేయాల్సిన పనులు, పూర్తికి సమయం అడిగి తెలుసుకున్నారు. రన్నింగ్ వాటర్ తో నూతన టాయిలెట్లు, టాయిలెట్ల మరమ్మత్తులు, పాఠశాల గదుల చిన్న చిన్న మరమ్మత్తులు, త్రాగునీరు, విద్యుత్ పనులు, తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు, పెయింటింగ్ తదితర పనులు



పూర్తి కావాలన్నారు. పాఠశాల ఆవరణలో, ప్రవేశం దగ్గర వెలుతురు వుండేలా వీధి లైట్ ఏర్పాటుచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులతో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటుచేసి, వారికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన పనులు అప్పగించిందని అన్నారు. అన్ని మౌళిక సదుపాయాలతో పాఠశాలలకు కొత్త హంగులు సమకూరుతున్నాయన్నారు. బడి బాట కార్యక్రమాన్ని గొప్పగా చేపట్టి, నమోదులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని, ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, భోజనం, యూనిఫామ్ లు అందిస్తున్నట్లు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. అంతకుముందు కలెక్టర్, రఘునాథపాలెం మండలం, వేపకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్ని పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ అప్పగించింది, ఎంతమేర పూర్తి చేసింది అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన యూనిఫామ్ లను పరిశీలించారు. పాఠశాలల పునఃప్రారంభం లోగా విద్యార్థులందరికీ యూనిఫామ్ అందేలా చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖరశర్మ, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా మే 29 అక్షరం న్యూస్:** మండలంలోని గంగారం గ్రామానికి చెందిన కాల్వ రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి చిత్రపటానికి పూలమాలవేసి అక్ష%శీ%తలు వేయడం జరిగింది విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామానికి ఎంతో కృషి చేశాడని అహర్నిశలు ప్రజల కోసమే పని చేశాడని కాల్వ శ్రీరాంపుర్ మండలానికి బస్సులు రావడానికి ఎంతగానో కృషి చేశాడని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకోవడం జరిగింది కాల్వ రాజిరెడ్డి ఆ రోజులలోనే డిపో మేనేజర్ లతో మాట్లాడి టైం కు బస్సులు వచ్చే విధంగా కృషి చేయడం జరిగిందని బస్సులు బస్టాండులో ఒక్కోసారి ఆపకుండా వెళ్ళిపోయేవారని వెంటనే బస్సు డిపో మేనేజర్లతో మాట్లాడి బస్సులు ఆపించేవాడని తన జీవితం బస్సుల కోసం గ్రామ ప్రజల కోసమే



అంకితం చేశాడని ఇలాంటి గొప్ప నాయకుడు గ్రామానికి దూరమవడం తో గ్రామ ప్రజలంతా విచారం వ్యక్తం చేస్తున్నారని అంతేకాకుండా గ్రామ ప్రజలందరితో సుపరిచిత వ్యక్తిగా అందరి మన్నలను పొందాడు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గాజనవేణ సదయ్య, గంగారం గ్రామ శాఖ అధ్యక్షులు బద్రి,( నేదురురమేష్) మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నరసింహారెడ్డి, యూత్ అధ్యక్షులు నోముల కిరణ్, సోన్నాయి టెంకం శివరామకృష్ణ, నాయకులు బంగారు రమేష్, రేకుల రఘు, ఎండి రహీం ఖాన్, గుడ్ల సంపత్, రానవేన రవీందర్, రాణవేన రామస్వామి, బాలే సమ్మయ్య, జంగిలి రాజేశం, చీర ఓదెలు, కాల్వ వేమారెడ్డి, బండారి సంపత్, గొడుగు సతీష్ ,నూనె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నరేష్‌కి నివాళులర్పించిన వాలీబాల్ ప్లేయర్స్

**ఖమ్మం/ తల్లాడ మే 29 (అక్షరంన్యూస్):** తల్లాడకు చెందిన వాలీబాల్ ఆటగాడు గరిడేపల్లి నరేష్ బుధవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా వాలీబాల్ సీనియర్ ఆటగాళ్లు గోపాల్ రెడ్డి, షేక్ మెహారాజ్, తంబి, సంపత్, వినోద్, కృష్ణ, అజయ్, దాదా తదితరులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. క్రీడాకారుడుగా నరేష్ జిల్లాలో అనేక పోటీల్లో గెలుపొంది ప్రజల మన్నలను పొందారని గుర్తు



చేశారు. నివాళులర్పించిన వారిలో పలువులు వాలీబాల్ ఆటగాళ్లు ఉన్నారు.



## అమ్మలగన్న అమ్మ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఓదెల/ పెద్దపల్లి మే 29(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో బుధవారం రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావుఅనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి వచ్చినఎమ్మెల్యే విజయరమణ రావు కు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగల్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి గోపగోని సాయ గౌడ్ తోపాటు నాయకులు, కార్యకర్తలు,, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు రాక కుటుంబ పోషణ భారం



**మద్నూర్ / మే 28 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** గ్రామాలు పారిశుధ్యంగా, పరిశుభ్రతంగా ఉండాలన్న గ్రామ పంచయతి కార్మికుల సేవాలతో గ్రామాలు పరిశుభ్రంగా కనబడుతాయి. చాలి చాలని జీతాలతో కార్మికులు ఉదయం సాయంత్రం నిరంతరం పనిలో నిమగ్నమై వారు గ్రామ పంచాయతికి సేవాలు అందించడం జరుగుతుంది. మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతిలో పని చేస్తున్న కార్మికులకు గత 7 నెలల నుండి జీతాలు అందాకా గ్రామ పంచాయతీ కార్మికులు అవస్థలు మరియు అనేక సమస్యలతో సత్తమవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగస్థులకు ఒక నెల జీతం రాకుంటానే రాష్ట్ర వ్యాప్తంగా హల్ చల్ కావడం జరుగుతుంది. గ్రామ అభివృద్ధి లో గ్రామ పంచాయతీ పారిశుధ్యంగా ఏర్పడాలని గ్రామ పంచాయతీ కార్మికులు (సాఫయిలు ) యొక్క శ్రమను గుర్తించకుండా వారికి నేరుగా ఒక నెల జీతం కాకుండా 7 నెలల నుండి జీతాలు అందకపోవడం తో ఒక వైపు జీతాలు రాక మానసికంగా కుంగిపోతు మరో వైపు కుటుంబ పోషణ భారం కావడం తో మరో వైపు పిల్లల యొక్క చదువు, ఆరోగ్యం బాగు కోసం చిల్లి గవ్వ లేకుండా పోవడం తో చేసేది ఏమి లేక అప్పుల ఉభిలో నిమగ్నం కావడం తో ఒక వైపు వడ్డీ పెర్గటం తో కార్మికులకు భారం కావడం జరుగుతుంది. గ్రామ పంచాయతీ సర్పంచుల యొక్క కాలంలో పూర్తి కావడం తో గ్రామ పంచాయతీ బాధ్యతలు ఒక ప్రత్యక అధికారి గ్రామ పంచాయతీ సెక్రెటరీ ద్వారా గ్రామ పంచాయతీ పాలన అరకొరగా కొనసాగటం తో కార్మికుల యొక్క జీతాలు పట్టించుకోకపోవడం తో కార్మికులు కుటుంబ పోషణతో సతమవుతున్నారు. చివరికి చేసేది ఏమి లేక గ్రామ పంచాయతీ సెక్రెటరీ సందీప్ కు వినతి పత్రం అందించి జీతాలు తక్షణమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్మికులు లక్ష్మణ్, ఖండు, సాయిలు, సరూ బాయి, రేఖ, తదితరులు కార్మికులు వినతి పత్రం ద్వారా తమ యొక్క జీతాల వ్యవస్థ గురించి తెలియజేయడం జరిగింది.

## ఏసీబీ డీఎస్పీ వైరమేష్ ప్రశంసా పత్రం..

**ఖమ్మం/ తల్లాడ మే 29 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ శాఖల్లో అవినీతి తిమింగలాల అక్రమాలకు చెక్ పెడుతూ వరుస దాడులతో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మారిన ఖమ్మం ఏసీబీ డిఎస్పి వై.రమేష్ కు బుధవారం ఏసీబీ



డీజీ (ఐపీఎస్) సీవీ ఆనంద్ హైదరాబాద్లో ప్రశంసా పత్రం అందజేశారు..